## నేటినుంచి 'ప్రజావాణి'

గద్వాల అర్బన్, డిసెంబర్ 10: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం నేటినుంచి జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కార్యాలయంలో కొనసాగుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ తెలియజేస్తూ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పల్లకీలో విహరించిన ధన్వంతరిస్వామి



పల్లకీలో విహరిస్తున్న శ్రీవారు

అయిజ, డిసెంబర్ 10: మండలంలోని ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి అభిషేకం, ఆకుపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలు, భాజాభజంత్రీలు, మేళతాళాల నడుమ పల్లకీలో ఆశీనులైన శ్రీవారు పురవీధుల గుండా ఊరేగారు. భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని చూసి తరించారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి యువకుడి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 10: ప్రమాదవశాత్తు కిందపడి యువకుడి మృతి చెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై అశోక్‌బాబు కథనం ప్రకారం.. ఎమ్మిగనూరుకు చెందిన మహేశ్ ఎర్రవల్లి చౌరస్తాలో కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సమస్యలతో రెండేండ్ల కిందట భార్య ఇంట్లో నుంచి కర్నూల్‌కు వెళ్లిపోయింది. భార్య వెళ్లిపోవడంతో మహేశ్ మద్యానికి బానిసయ్యాడు. శనివారం రాత్రి కల్లు తాగి వచ్చి పడుకున్నాడు. రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మూత్రవిసర్జనకు వెళ్లొచ్చి ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. తల్లి కళాయమ్మ ఫిరాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గద్వాల అర్బన్, డిసెంబర్ 10: మనస్తాపానికి గురై వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. గద్వాల టౌన్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని సుంకులమ్మ మెట్టు కాలనీకి చెందిన తెలుగు కృష్ణ(58) కుటుంబ సభ్యులతో గొడవ పడి కొన్నేండ్లుగా కాలనీలో వేరే ఇంట్లో నివాసముంటున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సుకు ప్రత్యేక పూజలు

మల్దకల్, డిసెంబర్ 10: మండలంలోని పాల్వాయి మీదుగా ఎల్కూర్‌కు వెళ్లే బస్సుకు పాల్వాయికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు ఆదివారం తోరణాలు కట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు గద్వాల వరకు టికెట్ లేకుండా బస్సులో ప్రయాణించారు. మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

***డ్రైవర్, కండక్టర్‌కు సన్మానం***

గట్టు, డిసెంబర్ 10: ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న సందర్భంగా గట్టు బస్టాండులో ఆదివారం ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌ను వార్డుసభ్యుడు రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పథకాల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ రగడ

- జెడ్పీచైర్‌పర్సన్ సరిత గోబ్యాక్ అంటూ నినాదాలు
- అత్యుత్సాహం చూపుతున్న అధికారులు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన సమస్య

గద్వాల, డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారికంగా శనివారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరబాద్‌లో ప్రారంభం చేయగా.. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, అధికారులు ప్రారంభించారు. అదే పథకాలను ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ సరిత మరోసారి జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు. మున్సిపాలిటీకి సంబంధించిన పథకాలను ప్రారంభించడానికి జెడ్పీచైర్‌పర్సన్‌కు ప్రొటోకాల్ ప్రకారం నిబంధనలు అడ్డున్నాయి. అయితే అధికారులు అత్యుత్సాహంతో గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని బస్తీదవాఖానలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్, నర్సింగ్ సిబ్బంది, ఆర్టీసీ డీఎంతో కలిసి ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించారు. అయితే ఇందులో అధికారులు ప్రొటోకాల్‌ను పాటించకపోవడంతో అక్కడి వార్డు కౌన్సిలర్ శ్రీను తన వార్డు ప్రజలతో కలిసి నా వార్డులో నాకు సమాచారం ఇవ్వకుండా పథకం ఎలా ప్రారంభిస్తారని వారితో వాదనకు దిగి సరిత గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. వాస్తవంగా మున్సిపాలిటీలో ఏ వార్డులో అయితే కార్యక్రమం ప్రారంభిస్తారో ఆ వార్డు కౌన్సిలర్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలి. కానీ అధికారులు ఇవ్వకుండా పథకాలు ప్రారంభించడంతో సమస్య మొదలైంది. జెడ్పీచైర్‌పర్సన్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఇది గమనించి జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ కిశోర్ ప్రొటోకాల్ విషయంలో పొరపాటు జరిగిందని, మరోసారి అలా జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం, పోలీసులు అక్కడకు వచ్చి వార్డు ప్రజలను శాంతింప జేయడంతో సమస్య సద్దుమణిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శ్రీను మాట్లాడుతూ.. జెడ్పీచైర్‌పర్సన్ కేబినెట్ హోదాలో ఉన్నా టౌన్‌లో మీకు ప్రొటోకాల్ వర్తించదని తెలిసి పథకాలు మీరు ప్రారంభించడానికి రావడం సిగ్గుచేటుగా ఉందన్నారు. గద్వాల మున్సిపాలిటీలో ఏ కార్యక్రమం జరిగినా ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఉంటుందని, ఇది తెలిసి ఉద్దేశపూర్వకంగా వార్డు ప్రజలను రెచ్చగొట్టడానికి కాంగ్రెస్ నాయకులు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కేబినెట్ హోదాలో జెడ్పీచైర్‌పర్సన్‌తోపాటు అధికారులకు ప్రొటోకాల్ తెలియకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను కలెక్టర్ శనివారం ప్రారంభించారని, తిరిగి ఏ హోదాతో జెడ్పీ చైర్‌పర్సన్ మున్సిపాలిటీలో ప్రారంభించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా ఉండాల్సిన దవాఖాన సూపరింటెండెంట్, ఆర్టీసీ మేనేజర్ జెడ్పీచైర్‌పర్సన్ చెప్పినట్లు అక్కడ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేసి బస్సులు తీసుకురావడం ఏంటని కౌన్సిలర్ ప్రశ్నించారు. అధికారులకు ఇంత అత్యుత్సాహం పనికిరాదని వారి పద్ధతి మార్చుకుంటే మంచిదన్నారు.



మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్, దవాఖాన సూపరింటెండెంట్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, రెడ్డి సంఘం నాయకులు

## రెడ్డీల ఐక్యతకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, రెడ్డి సంఘం నాయకులు

గద్వాల అర్బన్, డిసెంబర్10: రెడ్డీల ఐక్యత కోసం ప్రతిరెడ్డి నడుం బిగించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, రెడ్డి సంఘ రాష్ట్ర నాయకులు మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాంరెడ్డి పేర్కొన్నారు. నడిగడ్డ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నదీఅగ్రహారంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని రెడ్డి వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఉసిరి చెట్టుకు పూజ అనంతరం సభాప్రాంగణంలో శివపూజ చేసి జ్యోతిప్రజ్వలన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన రెడ్డీలను సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘ నాయకులు వెంకటరాజారెడ్డి, రంగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అయ్యపురెడ్డి, సుహాసినిరెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం

మల్దకల్, డిసెంబర్ 10: ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో కోటి దీపోత్సవంలో భాగంగా ఆదివారం కార్తీకదీపోత్సవం కొనసాగుతున్నది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, చిన్నారులు తెల్లవారుజామున లేచి స్వామివారి ఆలయం చుట్టూ దీపాలను వెలిగించి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అలాగే రాత్రివేళ్లలో స్వామివారి ఆలయ పరిసరాల చుట్టూ దీపాలు వెలిగిస్తున్నారు. దీనికిగానూ ఆలయాధికారులు అన్నివిధాలుగా భక్తులకు ఏర్పాటు చేశారు.

***బీచుపల్లిలో భక్తుల సందడి***

ఇటిక్యాల, డిసెంబర్ 10: పవిత్ర కార్తీక మాసం ఆదివారం సెలవుదినం కావడంతో బీచుపల్లి క్షేత్రంలో భక్తులు సందడి చేశారు. కృష్ణానదిలో స్నానమాచరించిన భక్తులు పుష్కరఘాట్ చెంత శివాలయం, కోదండరామాలయం, లక్ష్మీహయగ్రీవ సమేత జ్ఞానసరస్వతీ అమ్మవారి ఆలయం, ఆంజనేయస్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నదిలో కార్తీక జ్యోతులను విడిచారు. శివాలయం, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణాల్లో కార్తీక జ్యోతులను వెలిగించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ వారు అన్నిఏర్పాట్లను చేపట్టారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి రామన్‌గౌడ్ పర్యవేక్షించారు.



మల్దకల్ ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు



బీచుపల్లి క్షేత్రంలో కార్తీక జ్యోతులను వెలిగిస్తున్న భక్తులు

**PALAMOOR COLLEGE OF EDUCATION**
Amistapur (Vi), Bhoothpur (Mdl), Mahabubnagar (Dist)
(Affiliated to Palamuru University & Approved by NCTE)
**B.Ed. ADMISSIONS NOTIFICATION FOR 2023–2024.**
UNDER MANAGEMENT QUOTA SEATS ARE AVAILABLE
(Category 'B' Seats – 25%)
FOR ALL METHODOLOGIES:
1) MATHEMATICS 2) PHYSICAL SCIENCE 3) BIOLOGICAL SCIENCE
4) SOCIAL STUDIES 5) ENGLISH 6) TELUGU.
ELIGIBILITY:
1) TS Ed.CET – 2023 Qualified with or Without TS Ed.CET – 2023.
2) Candidates should have secured 50% of marks either in the Bachelor's Degree i.e., B.A./B.Sc./B.Com/ B.Sc.(Home Science) / BCA/BBM, B.A. (Oriental Languages), BBA, Engineering or in the Master's Degree or any other qualifications equivalent thereto. However, the candidates belonging to reserved categories Viz., SC/ST/BC and other reserved categories should have secured 40% in the qualifying examinations.
Sd/- PRINCIPAL
Contact No : 9985637725,9000252516

**GSN COLLEGE OF EDUCATION**
Polyshettypally(V), Balmoor (Mdl), Nagarkurnool (Dist), Telangana State
(Affiliated to Palamuru University & Approved by NCTE)
**B.Ed. ADMISSIONS NOTIFICATION FOR 2023–2024.**
UNDER MANAGEMENT QUOTA SEATS ARE AVAILABLE
(Category 'B' Seats – 25%)
FOR ALL METHODOLOGIES:
1) MATHEMATICS & PHYSICAL SCIENCE (08) 2) BIOLOGICAL SCIENCE (05)
3) SOCIAL STUDIES (10) 4) ENGLISH (02)
ELIGIBILITY:
1) TS Ed.CET – 2023 Qualified with or Without TS Ed.CET – 2023.
2) Candidates should have secured 50% of marks either in the Bachelor's Degree i.e., B.A./B.Sc./B.Com/ B.Sc.(Home Science) / BCA/BBM, B.A. (Oriental Languages), BBA, Engineering or in the Master's Degree or any other qualifications equivalent thereto. However, the candidates belonging to reserved categories Viz., SC/ST/BC and other reserved categories should have secured 40% in the qualifying examinations.
Sd/- SECRETARY & CORRESPONDENT
Contact No : 9490996590, 8074621622

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314474

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**CC CAMERAS**
★ CC TV's set కేవలం 8,999/- మాత్రమే 4 no's Cam's, I XVR, 500 GB HDD, 40 Mtr. Cable, Cell No.6303105278, 9866794809.
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794